నేడు జిల్లాకు మంత్రులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 13 : భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ, గణపురం మండలాలతో పాటు భూపాలపల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో పర్యటన వివరాలు వెల్లడించారు. మధ్యాహ్నం 12 గంటలకు భూపాలపల్లి ఆర్చి వద్ద రూ.50 కోట్లతో ఏర్పాటు చేసిన బుద్ధారం – కొడవటంచ బీటీ డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, 12:15 గంటలకు భూపాలపల్లిలో రూ.15 కోట్లతో 50 పడకల ఆయూష్ భవన నిర్మాణ పనులకు, 12:30కు రూ.130 కోట్లతో మెడికల్ కాలేజీ బిల్డింగ్ కాంప్లెక్స్ పనులకు, 12:45కు రూ.13 కోట్లతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 3వ అంతస్తులో గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.

అనంతరం మొగుళ్లపల్లి మండలానికి 108 అంబులెన్స్‌ను ప్రారంభించి డాక్టర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తారన్నారు. 1:30కు రూ.4 కోట్లతో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుంచి కేటీకే 2 ఇంక్లైన్ వరకు బీటీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, 1:45 గంటలకు అంబేద్కర్ సెంటర్‌లో ప్రజా పాలన విజయోత్సవ సభలో పాల్గొంటారని వివరించారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి


చిన్నారులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

గణపురం, డిసెంబర్ 13: కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, ఎవరూ అధైర్య పడొద్దని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కర్కపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవిశెట్టి రాంనర్సింహా రావు –సుమలత కూతురు నవ్యశ్రీ పుష్పాలంకరణ, కుమారుడు నాగేశ్వర్‌రావు పంచె కట్టు కార్యక్రమానికి ఆయన హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, మాజీ ఉప సర్పంచ్ అనగాని మల్లేశ్, నాయకులు ఏడెల్లి మల్లారెడ్డి, నాగేశ్వర్‌రావు, రామకోటయ్య, యూత్ నాయకులు పొట్ల భరత్, పొట్ల సందీప్ పాల్గొన్నారు.

గ్రూప్-2కు తొమ్మిది పరీక్ష కేంద్రాలు

ములుగురూరల్, డిసెంబర్ 13 : ములుగు జిల్లాలో ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు మొత్తం తొమ్మిది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు, అన్ని సౌకర్యాలు కల్పించినట్లు కలెక్టర్ టీఎస్ దివాకర శుక్రవారం తెలిపారు. మొత్తం 2,195మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నట్లు తెలిపారు. వీరిలో 55మంది దివ్యాంగులు అందులో 6మంది స్క్రిబ్స్ ఉన్నారని తెలిపారు. డిపార్ట్‌మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు 26మంది చొప్పున నియమించినట్లు తెలిపారు. రెండు సెషన్లుగా జరుగనున్న పరీక్షలకు అభ్యర్థులను ఉదయం 8:30 నుంచి, మధ్యాహ్నం 1:30 నుంచి అనుమతించనున్నట్లు తెలిపారు. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష కేంద్రాన్ని విడిచి వెళ్లవద్దని సూచించారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 13 : డిసెంబర్ 27, 28, 29 తేదీలలో జనగామ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుంచి క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజు ఆధ్వర్యంలో అండర్-20 విభాగంలో బాలురు, బాలికలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. జిల్లా నుంచి మొత్తం 250 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో 22 మంది బాలురు, 22 మంది బాలికలను ఎంపిక చేసినట్లు చెప్పారు. కబడ్డీ ఆడుకునేందుకు మ్యాట్‌ను అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చైర్మన్ రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మధుసూదనాచారి

కృష్ణకాలనీ, డిసెంబర్ 13: అనారోగ్యంతో వైద్యం పొంది సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి శుక్రవారం చెక్కులు అందజేశారు. 12 మంది లబ్ధిదారులకు రూ.3,07,500 విలువ గల చెక్కులు ఇచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777961 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

ఏఐవైహెచ్ పీఎస్ జిల్లా కమిటీ ఎన్నిక

కృష్ణ కాలనీ, డిసెంబర్ 13 : జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కేతిరి రమేశ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మానుపాటి సదయ్య, ప్రధాన కార్యదర్శిగా అంగిడి ఓదేలు, ఉపాధ్యక్షులుగా బండి రాజేశ్, గౌరవ సలహాదారుగా రేవెల్లి సమ్మయ్య, సహాయ కార్యదర్శిగా కేతిరి రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా ఏ సుధాకర్ నియామకమయ్యారు.

పాడి గేదెలకు దరఖాస్తు చేసుకోవాలి

ములుగురూరల్, డిసెంబర్ 13 : షెడ్యూల్డ్ కులాల కుటుంబాల ఉపాధి కోసం మినీ డెయిరీ ఫైలెట్ ప్రాజెక్టు ద్వారా సబ్సిడీపై రెండు పాడి గేదెలను ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల ఎస్సీ అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. గతంలో ఎంపికైన వారు సైతం మళ్లీ దరఖాస్తు అందించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ములుగులో విద్యార్థి సంవిధను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ములుగురూరల్/వాజేడు/ మంగపేట, డిసెంబర్ 13 : జిల్లాలోని జాకారం సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన 52వ సైన్స్‌ఫెయిర్‌లో పలువురు విద్యార్థులు ఉత్తమ ఎగ్జిబిట్లు ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ములుగు మండలంలోని మోడల్ పాఠశాలకు చెందిన 6వ తరగతి చదువుతున్న శిరుప సంవిధ జూనియర్ మ్యాథ్స్ విభాగంలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చింది. మొదటి బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. సంవిధను ప్రిన్సిపాల్ సింగారం దేవకి, ఉపాధ్యాయులు అభినందించారు. గైడ్ టీచర్లుగా చూకూరి సంతోశ్‌కుమార్, యూనస్ పాషాషేక్, ఎస్కార్ట్ టీచర్‌గా ప్రసన్న కుమార్ వ్యవహరించారు. వాజేడు మండలకేంద్రంలోని మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు కే శివ, ఎల్ రాంచరణ్ డిజాస్టర్ విభాగం నుంచి ఫైర్ ఫైటింగ్ రోబో ప్రదర్శన ఇచ్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరితోపాటు గైడ్ టీచర్లు బొగ్గం కుమార్ బాబు, సీహెచ్ సత్యనారాయణను ఎంఈవో తేజావత్ వెంకటేశ్వరరావు, హెచ్ఎం పీ సత్యనారాయణ ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం సోయం ఆనందరావు, ఉపాధ్యాయులు స్వరూప్‌సింగ్, రాజ్యలక్ష్మి, రవి, కంచు ప్రభాకర్, రాజేశ్, శ్రీరంగం పాల్గొన్నారు.

శ్రీరాంపతి కాల్వ షిల్ట్ తొలగింపు పనులు ప్రారంభం

కలెక్టర్ నిధుల నుంచి రూ.7లక్షలు మంజూరు

గోవిందరావుపేట, డిసెంబర్ 13 : లక్నవరం సరస్సు ఆయకట్టులో భాగంగా ప్రధాన కాల్వలో ఒకటి అయిన శ్రీరాంపతి కాల్వలో షిల్ట్, మరమ్మతు పనులను శుక్రవారం రైతులు ప్రారంభించారు. ప్రస్తుతం శ్రీరాంపతి కాల్వ కింద అధికారులు తైబందీ ప్రకటించడంతో షిల్ట్, చెత్త భారీగా పెరుకుపోయి పంట పొలాలకు నీరు అందే పరిస్థితి లేదని ఆయకట్టు రైతులు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె స్పందించి కలెక్టర్‌తో మాట్లాడి కలెక్టర్ నుంచి రూ.7లక్షల నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు మంత్రి సీతక్కతోపాటు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన వర్కర్ల ధర్నా

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 13 : పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ రాహుల్‌శర్మకు మెమోరాండం అంజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు.

విద్యార్థినితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై ఆరా

ములుగురూరల్, డిసెంబర్ 13 : రామన్నగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతూ సీఎం కప్ క్రీడల్లో అస్వస్థతకు గురైన గుగ్గూరి గోపిక ఎంజీఎంలో చికిత్స పొందుతున్న విషయం విదితమే. కాగా, శుక్రవారం డీఎంహెచ్‌వో గోపాల్‌రావు ఎంజీఎంలో విద్యార్థిని పరామర్శించారు. అనంతరం ఎంజీఎం దవాఖాన సూపరింటెండెంట్, వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించినట్లు తెలిపారు.

ఇంధన వనరుల పొదుపు భావితరాలకు వరం

మంగపేట, డిసెంబర్ 13 : ఇంధన వనరుల పొదుపు భావితరాలకు వరమని స్థానిక తహసీల్దార్ తోట రవీందర్, జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం వికాస్ అగ్రీఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ నాయిని వీరేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇంధన వనరులను ఆదా చేసి భావితరాలకు బహుమానంగా ఇవ్వాలన్నారు. సాంప్రదాయేతర ఇంధన వనరుల పరిరక్షణ, పొదుపునకు పాటుపడాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్థానిక రెండో ఎస్సై సురేశ్‌కుమార్, విద్యుత్ శాఖ ఏఈ శర్మ, లెక్చరర్లు సంతోష్‌కుమార్, రవీంద్రనాయక్, రేణుకాదేవి, అనిల్‌కుమార్, లక్ష్మణ, చిరంజీవి, వందన, వైష్ణవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల ఆందోళన

మొగుళ్లపల్లి, డిసెంబర్ 13 : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు రెండో రోజూ ఆందోళనను కొనసాగించారు. ఉపాధ్యాయుల నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్ల కార్డులతో శుక్రవారం భోజన విరామ సమయంలో పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలని, ఫ్యామిలీ పెన్షన్, ప్రమోషన్లు చేపట్టి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కోటేశ్వర్, వినయ్, అమరేశ్, ప్రణీత, అరుణ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ఏటూరునాగారం, డిసెంబర్ 13 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత గోస్కుల రాంబాబును మాలమహానాడు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈనెల 8వ తేదీన ఢిల్లీలోని పంచశీల్ క్షేత్రంలో భారతీయ దళిత సాహితీ అకాడమీ జాతీయ అధ్యక్షుడు ఎస్సీ సుమనాక్షర్ చేతుల మీదుగా రాంబాబు అవార్డు అందుకున్నారు. శుక్రవారం మాలమహానాడు సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకపోవడంతోపాటు సామాజిక సేవల్లో పాల్గొనడాన్ని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మాదిరి రామయ్య, వేల్పుల సమ్మక్క, మాదిరి రాంబాబు, కాళ్ల రామకృష్ణ, జూపాక అర్జున్, పెయ్యల రాకేశ్, చిక్కుల వినోద్, గద్దల ప్రణయ్ పాల్గొన్నారు.

నేడు మెస్ చార్జీల పెంపు ప్రారంభం

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 13 : శనివారం నిర్వహించనున్న మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పొరపాటు జరిగితే ఆయా శాఖల అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు అందించాలని, వసతి గృహాలు, రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాలల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లి తండ్రులు వస్తున్నారని, అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మోడల్ రెసిడెన్షియల్, కేజీబీవీ వసతి గృహాలు మొత్తం 61 ఉన్నాయని, అన్ని పాఠశాలల్లో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు కొత్త డైట్ చార్జీల ప్రకారం చికెన్ కర్రీ, బగారా రైస్, మిల్ మేకర్ కుర్మా, సాంబార్, పెరుగు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

కేటీపీపీలో నిరసన వ్యక్తం చేస్తున్న టీజీపీఈఏ నాయకులు

కేటీపీపీలో జేఏసీ ఆధ్వర్యంలో నిరసన

గణపురం,డిసెంబర్ 13: ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లోని విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా కేటీపీపీలో శుక్రవారం తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెపారు. ఈ సందర్భంగా ప్రైవేటైజేషన్ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం కేటీపీపీ సర్వీస్ బిల్డింగ్ ఎదుట జరిగిన సమావేశంలో టీజీపీఈఏ నాయకులు మాట్లాడారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తే ఆ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు పేదలకు ఇస్తున్న విద్యుత్ క్రాస్ సబ్సిడీలు ఎత్తివేస్తారన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న కూడా నిరసన కార్యక్రమం ఉంటుందని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీజీపీఈఏ కేటీపీపీ నాయకులు పాల్గొన్నారు.

కాస్తులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలి

గోవిందరావుపేట, డిసెంబర్ 13 : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ, పోడు సాగు భూములు చేసుకుంటున్న ప్రతి రైతుకూ ప్రభుత్వం పట్టాలు అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పస్రా రైతు సంఘం కార్యాలయంలో శుక్రవారం సామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కన్నోజు సదానందం అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చి యేడాది గడుస్తున్నా పట్టాలు అందించకపోవడంతో రైతులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. లక్నవరంలోకి గోదావరి జలాలను మళ్లించాలని కోరారు. నాయకులు సారయ్య, సూర్యనారాయణ, ధర్మారెడ్డి, ఆదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి, కృష్ణ, లెనిన్, కోటేశ్వర్‌రావు, ఆగిరెడ్డి ఉన్నారు.

రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేయాలి

ధాన్యాన్ని పరిశీలిస్తున్న గోవింద్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు

ములుగురూరల్, డిసెంబర్ 13 : రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజతోపాటు తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేయాలని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, పోరిక గోవింద్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని జగ్గన్నపేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో 5నుంచి 7కిలోల వరకు తరుగు పేరుతో కట్ చేయడం దారుణమన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు సానికొమ్ము ఆదిరెడ్డి, గడ్డమీది భాస్కర్, కవ్వంపెల్లి బాబు ఉన్నారు.

అస్తవ్యస్త పాలన

రాష్ట్రంలో పరిపాలన అంతా అస్తవ్యస్థంగా మారిందని గోవింద్‌నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యేడాది పూర్తవుతున్నా కీలకమైన హోం శాఖ, గిరిజనశాఖ, విద్యాశాఖతోపాటు మరిన్ని శాఖలకు మంత్రులను కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయా శాఖలకు మంత్రులు లేకపోవడంతో పాలన సరిగా జరగడం లేదని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిర్మాణ రంగ కార్మికుల ధర్నా

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 13 : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిర్మాణ రంగ కార్మికులు ధర్నా చేశారు. అనంతరం వారు ఏఎల్‌వో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకటేశ్ మాట్లాడారు. భవన నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదంలో మరణిస్తే రూ.10 లక్షల ప్రమాద బీమా, సాధారణంగా మృతి చెందితే రూ.5 లక్షల బీమా కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మహిళా విభాగం బండారి లావణ్య, శ్రీపతి వసంత, అనిత, రాధ, లక్ష్మి, రవి, రమేశ్, రేవల్లి శ్రీనివాస్, అంకం రాజబాబు, లేతకరి శ్రీనివాస్, లేతకారి తిరుపతి, సారయ్య, రాజన్న, రేవెల్లి అశోక్, రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలి

ములుగురూరల్, డిసెంబర్ 13 : మండలంలోని అన్నంపల్లి నుంచి దేవగిరిపట్నం వరకు కంకర రోడ్డు నిర్మాణం చేపట్టి సంవత్సరం దాటుతున్నా ఇంకా పూర్తి కాలేదని, వెంటనే ప్రభుత్వం, అధికారులు రోడ్డు పనులను పూర్తి చేయాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండీ అమ్జద్‌పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన రోడ్డును పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ప్రజాసంఘాల నాయకులు ఎంఈ మదర్, సుబ్బారెడ్డి, స్వామి, లక్ష్మీ పాల్గొన్నారు.

పెరిగిన మెస్ చార్జీలు నేటి నుంచి అమలు

భోజనం చేస్తున్న విద్యార్థులు(ఫైల్)

ఏటూరునాగారం, డిసెంబర్ 13 : సంక్షేమ పాఠశాలలు, హాస్టల్స్‌లో మెనూ చార్జీలు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం నేటి నుంచి అమలు చేయనున్నట్లు గిరిజన సంక్షేమశాఖ డీడీ పోచం తెలిపారు. ఈ మేరకు ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కొత్త మెనూను పిల్ల ల తల్లిదండ్రుల సమక్షంలో శనివారం నుంచి అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తల్లిదండ్రులకు ఆయా పాఠశాలల నుంచి సమాచారం పంపించారు. తల్లి లేదా తండ్రి తప్పకుండా హాజరయ్యే విధంగా చూస్తున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారు లు సమావేశం నిర్వహించనున్నారు. అనంత రం సహపంక్తి భోజనం చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ప్రత్యేకాధికారులను నియమించినట్లు గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పోచం తెలిపారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ, కస్తూ ర్బా పాఠశాలల్లో అమలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఇక పెరిగిన మెనూ చార్జీ ప్రకారం రోజు వారీగా అందించే భోజనం, అల్పాహారం, మటన్, చికెన్, కోడిగుడ్లు, అరటి పండ్లు, స్నాక్స్‌లో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. మెనూలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు జరుగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉంది.

సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 13 : సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని ఎస్‌పోటుజీఎం కవీంద్ర అన్నారు. శుక్రవారం కేటీకే ఓసీ-3 ప్రాజెక్టులో ఆయన అధ్యక్షతన బహు శాఖల సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, ప్రతి విభాగంలోని ప్రగతి, భవిష్యత్ లక్ష్యాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కవీంద్ర మాట్లాడుతూ ఉపకరణాలను సమర్థవంతంగా వినియోగించాలని, రక్షణ చర్యలు తప్పకుండా పాటించాలన్నారు. భవిష్యత్ తరాలకు భద్రంగా సంస్థను అందించడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అన్ని విభాగాల పర్సనల్, ఫైనాన్స్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

ములుగురూరల్, డిసెంబర్ 13 : రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రేగుల సహదేవ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో చేపట్టిన సమ్మెకు ఆయన శుక్రవారం మద్దతు తెలిపి మాట్లాడారు. 33జిల్లాల్లో గత వారం రోజుల నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మె చేపట్టినట్లు తెలిపారు. 19,323 మంది ఉద్యోగస్తులకు తక్షణమే రెగ్యులర్ చేయాలని అన్నారు. గత సంవత్సరం వరంగల్‌లోని ఏకశిల పార్క్ వద్ద సమ్మె చేస్తున్న క్రమంలో దీక్ష శిబిరానికి ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వచ్చాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడితే వంద రోజుల్లో సచివాలయానికి పిలిపించి టీ తాగే సమయంలో ఉద్యోగులను రెగ్యులర్ జీవో ఇచ్చి పంపిస్తామని తెలిపాడని గుర్తు చేశారు. సీఎం అయిన తర్వాత విషయా